నిర్యాణం

స్ఫూర్తి ప్రదాతలు

అమ్మమ్మ - తాతయ్య
తనుబుద్దు పెద బసివిరెడ్డి
వెంకట సుబ్బమ్మ

తల్లిదండ్రులు
దేవగిరి వెంకట సుబ్బారెడ్డి
కోటమ్మ

మేనత్త
శ్యామల రత్తమ్మ

నాయనమ్మ - తాతయ్య
దేవగిరి వెంకటరత్నం
మహాలక్ష్మీ

అత్తమామలు
మోదుగుల రామిరెడ్డి
కోటమ్మ

స్ఫూర్తి సాగరం



కీ॥శే॥ మోదుగుల ఆదిలక్ష్మి గారు

జననం : 18-10-1942 మరణం : 09-05-2024

వికసిత వదనంతో ఆహ్వానించటం... మధురమైన మాటలతో పలకరించటం
ఆత్మీయ ఆతిధ్యంతో ఆదరించటం... మీకు పెట్టిన ఆభరణాలూ ఆదరణీయాలు !

మీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

భర్త : **మోదుగుల పాపిరెడ్డి** న్యాయవాది

స్ఫూర్తిధారులు

పెద్ద తమ్ముడు
దేవగిరి రామలింగారెడ్డి
ఇందిరాదేవి

చిన్న తమ్ముడు
దేవగిరి రఘురామిరెడ్డి
లీలారెడ్డి

కుమారుడు - కోడలు
మోదుగుల వాసుదేవరెడ్డి - ఉదయ కుమారి

కుమారుడు - కోడలు
మోదుగుల వేణుగోపాలరెడ్డి - మాధవీకృష్ణ

కూతురు - అల్లుడు
ఆళ్ళ దాక్షాయణి - అయోధ్య రామిరెడ్డి MP

మనవడు, మనవరాలు
అఖిలాండేశ్వరి - యజ్ఞేష్ రెడ్డి
మోదుగుల కార్తీక్ రెడ్డి

మనవళ్ళు
మోదుగుల సాకేత్ రామిరెడ్డి
మోదుగుల ప్రణవ్ సుబ్బారెడ్డి

మనవళ్ళు, మనవరాళ్ళు
ఆళ్ళ శరణ్ - శ్రావ్య
ఆళ్ళ ఇషాన్

అంతిమయాత్ర : ది. 10-05-2024 శుక్రవారం ఉదయం10గం॥లకు
గుంటూరు, రెడ్డిపాలెంలోని వైకుంఠధామంలో నిర్వహించబడును

క్లుప్తంగా

తనిఖీల్లో రూ.20 లక్షలు స్వాధీనం



గుంటూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలో భాగంగా ఎఫ్ఎస్‌టీ టీం రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జొన్నలగడ్డ గ్రామ సమీపంలో ఒక కారు రోడ్డు పక్కన నిలిపి ఉందన్న సమాచారం మేరకు ఎఫ్ఎస్‌టీ టీం అక్కడికి చేరుకుని తనిఖీ చేయగా కారు డిక్కీలో అట్ట పెట్టెల్లో రూ.20 లక్షల నగదు ఉందని తెలిపారు. విజయవాడకు చెందిన వ్యక్తి తన కారులో నగదు తీసుకెళుతున్నాడని తెలిపారు. నగదుకు సంబంధించి ఎటువంటి సమాచారం, కారణాలను సదరు వ్యక్తి చెప్పక పోవటంతో కేసు నమోదు చేసి స్టేషన్‌కు తదుపరి చర్యల నిమిత్తం తరలించామన్నారు.

వేసవి ప్రత్యేక రైళ్లు



లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం గుంటూరు డివిజన్ మీదుగా కాచిగూడ – బరంపూర్ మీదుగా సమ్మర్ ప్రత్యేక రైళ్లు కేటాయించినట్లు గుంటూరు డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ గురువారం తెలిపారు. కాచిగూడ – బరంపూర్(07135) ప్రత్యేక రైలు ఈనెల 11న కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈరైలు కాచిగూడ మీదుగా రాత్రి 10.55 గంటలకు బయల్దేరి, బరంపూర్ స్టేషన్‌కు మరుసటి రోజు సాయంత్రం 5 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. బరంపూర్ – కాచిగూడ(07136) ఈనెల 12న బరంపూర్ నుంచి రాత్రి 10.35 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు కాచిగూడ స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ రైలు మల్కాగ్గిరి, నల్గొండ, మిరియాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, యలమంచలి, అనకాపల్లి, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాసా, స్టేషన్‌ల మీదుగా ప్రయాణిస్తుందని తెలిపారు.

జేవీకేతో ఠీవీగా బడికి

- పేద విద్యార్థుల చదువుల బాధ్యత తీసుకున్న సీఎం జగన్ ప్రభుత్వం
- జేవీకేలో పుస్తకాలు, నోట్సులు సహా 10 రకాల సామగ్రి అందజేత
- ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చు లేని ఉచిత విద్య
- జిల్లాలో గత నాలుగు విద్యాసంవత్సరాల్లో 5.21 లక్షల జేవీకే కిట్లు పంపిణీ
- నాలుగేళ్లలో రూ.95.96 కోట్లు వెచ్చించిన ప్రభుత్వం
- పాఠశాలలు తెరిచిన రోజే పండుగలా జేవీకే కిట్లు పంపిణీ
- నెలల తరబడి పాఠ్య పుస్తకాలే ఇవ్వని గత టీడీపీ ప్రభుత్వం

విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని పెంచిన జగనన్న విద్యాకానుక(జేవీకే) కిట్

మంచి కలర్‌ఫుల్ యూనిఫాం.. కొత్త బూట్లు, సాక్సులు, టై, బెల్టులతో, చక్కటి బ్యాగు భుజాన తగిలించుకుని ఇంట్లో బై చెప్పి.. హుషారుగా స్కూలుకు వెళ్తున్న విద్యార్థులు.. వీళ్లు ఏ కార్పొరేటో, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులనుకుంటే పొరపాటే.. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రభుత్వ విద్యావ్యవస్థకు మారిన పాఠశాలలు ప్రత్యక్ష ఉదాహరణ అయితే.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరో ఉదాహరణగా నిలుస్తున్నారు. ఐదేళ్ల క్రితం ఎవరూ కలలో కూడా ఊహించని రీతిలో ప్రభుత్వ బడులు, విద్యాబోధన విధానం మారగా.. జేవీకే కిట్ల ద్వారా విద్యార్థులు సైతం పెరిగిన ఆత్మవిశ్వాసంతో హుందాగా పాఠశాలలకు వెళుతూ.. చక్కటి ప్రతిభ చూపుతూ.. మంచి ఫలితాలు సాధిస్తున్నారు.



జగనన్న విద్యాకానుక కిట్ సామగ్రి

ఇదిగో..మార్పు

గుంటూరు ఎడ్యుకేషన్: పేద, మధ్య తరగతి విద్యార్థులకు పైసా ఖర్చు లేని నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి పెద్ద దిక్కుగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పిల్లలను బడికి పంపేందుకు వెనుకాడుతున్న పేద కుటుంబాల తల్లిదండ్రులకు నేనున్నాను అనే భరోసా ఇస్తూ చదువుకునేందుకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని ఉచితంగా ఇచ్చి పేద విద్యార్థుల పాలిట పెన్నిధిగా మారారు. పాఠశాలలు తెరిచిన తరువాత నెలల తరబడి పాఠ్య పుస్తకాలు అందని పరిస్థితులు, ఎప్పుడో ప్రభుత్వం దయచూపితే అరకొరగా పంపిణీ చేసే యూనిఫాంతో సరిపెట్టుకోవాల్సిన దశాబ్దాల చరిత్రను తిరగరాసిన వైఎస్ జగన్ ప్రభుత్వం పేద పిల్లలకు విద్యను హక్కుగా మార్చింది. జగనన్న విద్యాకానుక స్టూడెంట్ కిట్‌తో విద్యార్థుల తలరాతలు దిద్దింది.

జేవీకే కానుక కిట్ ఇదీ..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు నాణ్యమైన బ్రాండెడ్ నోటు పుస్తకాలతో పాటు మూడు జతల యూనిఫాం, బూట్లు, రెండు జతల సాక్సులు, టై, బెల్టు, ఆకర్షణీయమైన పుస్తకాల బ్యాగు, డిక్షనరీతో కూడిన కిట్‌ను ఉచితంగా ఇస్తూ ప్రభుత్వ విద్యను కార్పొరేట్‌స్థాయికి తీసుకెళ్లింది. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు యూనిఫాం ధరించి, టై, బెల్టు పెట్టుకుని, బూట్లు వేసుకుని, బ్యాగుతో పాఠశాలకు హుందాగా వెళ్లే సామర్థ్యాన్ని వారికి ఇచ్చింది.

నాలుగేళ్లలో 5.21 లక్షల జేవీకే కిట్లు..

గత నాలుగు విద్యాసంవత్సరాల్లో 5.21 లక్షల జేవీకే కిట్లు పంపిణీ గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గత నాలుగు విద్యాసంవత్సరాల్లో 5,21,380 కిట్‌లను పంపిణీ చేసిన ప్రభుత్వం, రూ.95.96 కోట్లు వెచ్చించింది. గత నాలుగేళ్లుగా వరుసగా ప్రతి యేటా పాఠశాలలు తెరిచిన రోజే విద్యాకానుక కిట్ల పంపిణీని పండుగలా నిర్వహించింది. చదువుకునేందుకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగించింది.

జిల్లాలో విద్యాకానుక కిట్ల పంపిణీ ఇలా...

ఏడాది	పాఠశాలలు	విద్యార్థులు	కిట్ ధర	వెచ్చించిన నిధులు
2020-21	1,140	1,31,366	రూ.1,350	రూ.17.73 కోట్లు
2021-22	1,164	1,37,713	రూ.1,667	రూ.22.96 కోట్లు
2022-23	1,133	1,35,871	రూ.1,996	రూ.27.12 కోట్లు
2023-24	1,106	1,16,430	రూ.2,418	రూ.28.15 కోట్లు

జగన్ మామయ్యే చదివిస్తున్నారు



మా నాన్న శామ్యేలు బేల్దార్ మేస్త్రిగా పని చేస్తున్నారు. వరుసగా నాలుగో సారి విద్యాకానుక కిట్ అందుకున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ చదువులు చెప్పిస్తున్న సీఎం జగన్ మామయ్య మా చదువుల బాధ్యత తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన ఆశయాలను నెరవేర్చేవిధంగా చదువుతాం.

– సీహెచ్ ప్రవీణ్, 8వ తరగతి విద్యార్థి, గుంటూరు

అన్నా చెల్లెళ్లం ఒకే స్కూల్లో చదువుతున్నాం



నేను 8వ తరగతి, నా చెల్లెలు సౌమ్యలక్ష్మి 7వ తరగతిలోకి వచ్చాం. నాన్న శ్రీనివాసరావు ప్రైవేటు కంపెనీలో సేల్స్‌మేన్‌గా ఉద్యోగం చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మా పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి పర్చారు. పాఠశాల తెరిచిన రోజునే జేవీకే కిట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. జగన్ మామయ్యకు కృతజ్ఞతలు

– ఎం.వెంకటసాయి మణికంఠ, సౌమ్యలక్ష్మి, గుంటూరు

మా మద్దతు అనిల్‌కే..!



ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌ను సత్కరించిన తెనాలి యాదవ నేతలు

తెనాలి: నరసరావుపేట ఎంపీ టికెట్‌ను తొలిసారిగా యాదవులకు కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీకి యాదవులంతా మద్దతుగా నిలవాలని తెనాలికి చెందిన యాదవ నేతలు కోరారు. పట్టణానికి చెందిన వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ అఖిలేష్ ఇతర యాదవ ప్రముఖులు గురువారం నరసరావుపేటలోని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను కలిశారు. తమ మద్దతు తెలియజేస్తూ అనిల్ గెలుపు కోసం కృషిచేస్తామని హామీనిచ్చారు.. శాలువా, పూలమాలతో సత్కరించి, శ్రీకృష్ణుడి విగ్రహాన్ని జ్ఞాపికగా బహూకరించారు. అనిల్‌ను గెలిపించడం ద్వారా సీఎం వైఎస్ జగన్ పెట్టుకున్న నమ్మకాన్ని, చూపుతున్న అభిమానాన్ని నిలుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడిబోయిన బుచ్చిరాజు, తాడిబోయిన సాంబశివరావు, తాడిబోయిన నాగేశ్వరరావు, గంపల శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ ఫేక్ కాల్స్

- ప్రభుత్వంపై బురద చల్లుతూ ప్రజలకు ఫోన్లు
- సంక్షేమ పథకాల్లో లోపాలంటూ ఐవీఆర్‌ఎస్ సంభాషణలు
- భూములు లాగేసుకుంటారని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం
- బ్లాక్ చేస్తున్న కొద్దీ కొత్త నంబర్లతో ఫోన్లు
- స్పామ్ కాల్స్‌గా పేర్కొంటూ బ్లాక్ చేస్తున్న వినియోగదారులు



టీడీపీ నుంచి వస్తున్న కాల్స్‌ను బ్లాక్ చేస్తున్న వినియోగదారులు

గుంటూరు ఎడ్యుకేషన్: సార్వత్రిక ఎన్నికల వేళ ప్రభుత్వంపై టీడీపీ ఫేక్ కాల్స్ ద్వారా దుష్ప్రచారం సాగిస్తోంది. ప్రభుత్వ పనితీరు బాగోలేదని, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే ఓటు వేయాలంటూ ఫోన్ కాల్స్ ద్వారా ఊదరగొడుతోంది. కొత్త నంబరు నుంచి ఫోన్ రావడంతో లిఫ్ట్ చేసిన వినియోగదారుల చెవులు చిల్లులు పెడుతోంది. చంద్రబాబు పరిపాలన అమోఘం అని, రాజధాని నిర్మాణం అవసరమని, ఉపాధి లేదనీ, సంక్షేమం, అభివృద్ధి పేరుతో కల్లబొల్లి మాటలు చెబుతూ పదే, పదే ఫేక్ కాల్స్‌తో ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. ఎన్నికల్లో మీ ఓటు ఏ పార్టీకి వేస్తారంటూ సర్వే నిర్వహిస్తున్నారు.



సెల్ ఫోన్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని టీడీపీ సాగిస్తున్న ఊకదంపుడు ప్రచారంపై ప్రజలు తమదైన శైలిలో సమాధానమిస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న పథకాల్లో లోపాలంటూ ఐవీఆర్ఎస్ ద్వారా సంభాషణలు చేయడంతో పాటు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా భూములు లాగేసుకుంటున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా ప్రతి వినియోగదారునికి రోజులో ఐదు నుంచి పది కాల్స్ టీడీపీ నుంచే వస్తున్నాయి. టీడీపీ నుంచి వస్తున్న కాల్స్‌ను బ్లాక్ చేస్తూ వాటిని స్పామ్ కాల్స్‌గా మెన్షన్ చేస్తూ వినియోగదారులు తిప్పికొడుతున్నారు. వినియోగదారుడు బ్లాక్ చేసిన నంబర్ నుంచి కొత్త కొత్త నంబర్లతో ఫోన్లు చేస్తుండటంతో సంబంధిత సెల్ ఫోన్ నెట్‌వర్క్ ద్వారా డీఎన్‌డీ ఆప్షన్ ద్వారా ప్రమోషనల్ కాల్స్‌ను పూర్తిగా బ్లాక్ చేసుకుంటున్నారు. ట్రూ కాలర్ వాడుతున్న వారికి టీడీపీ నుంచి కాల్ రావడంతోనే స్పామ్ కాల్‌గా డిస్ప్లే అవుతువడటంతో ఫోన్ లిఫ్ట్ చేయకుండానే బ్లాక్ చేసి, తలనొప్పిని వదిలించుకుంటున్నారు. ఈ విధంగా టీడీపీ నుంచి ప్రతి రోజూ పదుల సంఖ్యలో కొత్త నంబర్లతో ఫేక్ కాల్స్ వెళ్తున్నప్పటికీ ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు.

బయటికొస్తున్న వసంత నేలమాళిగలు!

- మైలవరం నియోజకవర్గంలో రూ.300 కోట్లకుపైగా డంప్ చేసినట్లు ప్రచారం
- ఇప్పటికే రూ.30లక్షల మద్యం, రూ.కోటి నగదు పట్టివేత
- ఇదంతా ఉమా వర్గీయుల పనేనంటూ ప్రచారం



వసంత అనుచరుల నుంచి పట్టుబడిన మద్యం కేసులు(ఫైల్)

జి.కొండూరు: టీడీపీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకటకృష్ణప్రసాద్ నేలమాళిగలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఐదేళ్ల ఎమ్మెల్యేగా ఉండి ప్రజాదరణ కోల్పోయిన వసంత, పార్టీ మారి టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు ఓటర్లను ప్రలోభపెట్టడమే లక్ష్యంగా ఆయన చేస్తున్న చర్యలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. తన ప్రత్యర్థి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావుని రాజకీయంగా ఎదుర్కోలేక తనకున్న ఆర్థిక బలంతో డబ్బు, మద్యాన్ని భారీ స్థాయిలో నియోజకవర్గంలో డంపు చేశారని వచ్చిన ఆరోపణలను నిజం చేశారు. ఇప్పటికే భారీ స్థాయిలో మద్యం, డబ్బు పట్టుబడటంతో పాటు ఇంకా భారీగా డబ్బు నిల్వలు ఉన్నట్లు అధికారులకు సమాచారం అందుతుండటంతో సోదాలు జరుపుతూనే ఉన్నారు. ఇదిలా ఉంటే ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలవాలనే వసంత పదవీ కాంక్షకు దేవినేని ఉమా వర్గీయులు చరమగీతం పాడేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది.

రూ.300కోట్లు డంప్!

మైలవరం నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడమే లక్ష్యంగా రూ.300కోట్లకు పైగా నగదు, భారీగా మద్యం సీసాలను నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వసంత తన అనుచరుల ఇళ్ల వద్ద డంపు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఓటర్లను ఎలాగైనా ప్రలోభపెట్టడమే లక్ష్యంగా ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైలవరం మండల పరిధి అనంతవరం వద్ద వసంత అనుచరుడు చేబ్రోలు రాజుతో పాటు మరో నలుగురు టీడీపీ కార్యకర్తలు మద్యం తరలిస్తూ పట్టుబడగా వీరి నుంచి 400కేస్‌ల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వెంటనే బుధవారం గొల్లపూడిలోని ఆలూరి సురేష్ ఇంట్లో ఎన్నికలలో పంపిణీ చేసేందుకు దాచి ఉంచిన రూ.కోటి నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు ఘటనలతో వసంత ప్రలోభాల పర్వం గుట్టు రట్టైంది.



గొల్లపూడిలోని ఆలూరి సురేష్ నివాసం, రూ.కోటి పట్టుబడింది ఇక్కడే

ఉమా వర్గీయుల పనేనంటూ..

వసంత వెంకటకృష్ణప్రసాద్ అనుచరుల వద్ద మద్యం, నగదు పోలీసులకు పట్టబడిన ఘటనల వెనక దేవినేని ఉమా వర్గీయులు ఉన్నట్లు చర్చ జరుగుతోంది. దేవినేని ఉమామహేశ్వరరావుకి సీటు దక్కకపోవడం వల్లే తన అనుచరుల చేత పోలీసులకు లీకులు ఇప్పించి నగదు, మద్యాన్ని పట్టిస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా చర్చ సాగుతోంది. వసంత వెంకటకృష్ణప్రసాద్ రాజకీయంగా మైలవరం నియోజకవర్గంలో పాతుకుపోతే దేవినేని ఉమామహేశ్వరరావు రాజకీయ భవిష్యత్తుకు ఎండ్ కార్డు పడుతుందేమోనని భయంతోనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీలోనే మరోవర్గం నాయకులు చర్చించుకుంటున్నారు.

ఆసక్తిగా గమనిస్తున్న ప్రజలు

వసంత వెంకటకృష్ణప్రసాద్, దేవినేని ఉమామహేశ్వరరావులు రాజకీయ ఆధిపత్యం కోసం పడుతున్న పాట్లను నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. పదవీకాంక్షతో దశాబ్దాల వైరాన్ని పక్కనబెట్టిన ఒకరితో ఒకరు చేతులు కలపడం, ఆ వెంటనే ఉమా వర్గీయులపై వసంత తన ఉద్యోగులతో నిఘా పెట్టడం, ఆ వెంటనే వసంత డంప్ చేసిన నగదు, మద్యం పట్టుబడటం వంటి ఘటనలతో నియోజకవర్గ ప్రజలకు ఒక క్రైమ్ థ్రిల్లర్ మూవీని చూసినట్లు ఉంది. నియోజకవర్గ టీడీపీలో జరుగుతున్న రోజుకో వింత పరిణామం చూసిన ప్రజలు, వసంత తన ఓటమిని ముందే గ్రహించి పరువు నిలబెట్టుకునేందుకు ప్రలోభాలకు తెరలేపారని చర్చించుకుంటున్నారు. ఇదంతా ఇలా ఉంటే వసంత, ఉమా చేష్టలు పార్టీ అస్తిత్వానికే ప్రమాదంగా మారాయంటూ టీడీపీ సీనియర్లు తలలు పట్టుకుంటున్నారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న పార్టీలో ఇటువంటి పరిణామాల వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హలో..1950.!



సత్తెనపల్లి: ఎన్నికలకు సంబంధించి ఏ అంశం మీదైనా.. సందేహాలు నివృత్తి చేసుకోవడానికి, ఫిర్యాదులు చేయడానికి జిల్లా కలెక్టరేట్‌లో అందుబాటులో ఉన్న ఉచిత సహాయ వాణి (టోల్ ఫ్రీ) నంబరు 1950. ఎన్నికల సంఘం 1950 జనవరి 25న స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థగా ఏర్పాటైంది. ఇది ఎన్నికలకు సంబంధించినంత వరకు స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రతిసారి సాధారణ ఎన్నికల సమయంలో దేశవ్యాప్తంగా 50 లక్షల మంది ఉద్యోగుల సేవలను వినియోగించుకుంటుంది. దేశంలో మొదటిసారి సాధారణ ఎన్నికలను హిమాచల్ ప్రదేశ్‌లోని 'చిని' లో నిర్వహించారు. ఆ సమయంలో ఎన్నికల సంఘం పుట్టిన సంవత్సరం 1950 నంబరును ఆ సంస్థ ఉచిత సహాయ, ఫిర్యాదుల కోసం కేటాయించడం గమనార్హం. ఈ సహాయ కేంద్రం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:30గంటల వరకు అందుబాటులో ఉంటుంది.

ఫిర్యాదులు చేయవచ్చు..

ఎన్నికల సమయంలో అధికారులు, ఉద్యోగులు నిబంధనలు పాటించుకున్నా.. అధికారులు ఎవరైనా రాజకీయ పార్టీలతో అంటకాగినా.. వారు చేసే విందు, వినోదాల్లో పాల్గొన్నా ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదులు చేయొచ్చు. కొంత మంది అధికారులు దూర ప్రాంతాల నుంచి ఎన్నికల విధులకు వస్తుంటారు. పార్టీల నాయకులు వారికి వసతి, భోజనం ఏర్పాట్లు చేస్తుంటారు. అటువంటి వారిపైన ఫిర్యాదు చెయొచ్చు.

ఆరోగ్యమే.. మహా భాగ్యం

- పేద ప్రజలకు బలవర్థకమైన ఫోర్టిఫైడ్ బియ్యం
- ఇంటి వద్దకే రేషన్ సరఫరాతో సమయం ఆదా
- పౌర సరఫరా శాఖలో ప్రభుత్వం వినూత్న మార్పులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కార్డుదారులు

రాజు తన రాజ్యం విస్తరించుకోవాలని.. తన పరివారాన్ని పెంచుకోవాలని, తన కీర్తి కిరీటాలు ఎల్లలు దాటాలని ఆకాంక్షిస్తాడు. అదే నాయకుడైతే.. ఇంకా చెప్పాలంటే ప్రజల మెచ్చిన పాలకుడైతే ముందుగా తన ప్రజలు సంతోషంగా.. ఆరోగ్యంగా జీవించాలని భావిస్తాడు. ఆ దిశగా కృషి చేస్తాడు. ఈ కోవలోకి వస్తారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. పేదవాళ్లే కదా.. ఏం తింటే ఏముందిలే అనుకోలేదు. మధ్య తరగతి, పేదవారు తినే రేషన్ బియ్యం ఉపయోగంగా, ఆరోగ్యకరంగా ఉండాలని భావించారు. అంతేకాదు సరుకులు అందజేసే పౌర సరఫరాల శాఖలో సమూల మార్పులు తీసుకొచ్చారు. సార్టెక్స్, ఫోర్టిఫైడ్ బియ్యంతో పాటు ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ సదుపాయాన్ని కల్పించారు. సిబ్బంది ప్రజలతో ఎంతో మర్యాదగా మెలిగే విధంగా మార్పులు చేశారు.

గుంటూరు వెస్ట్: గుంటూరు జిల్లాలో మొత్తం 5.99 లక్షల రేషన్ కార్డులున్నాయి. గతంలో వీరందరికీ 972 రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకులు అందజేసేవారు. 2019 తర్వాత ఈ శాఖలో సమూల మార్పులు చేశారు సీఎం వైఎస్ జగన్. 353 ఎండీయూ వాహనాల ద్వారా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని 2021 ఫిబ్రవరి నుంచి ప్రారంభించారు. అత్యంత నాణ్యమైన సార్టెక్స్ బియ్యాన్ని పంపిణీ ప్రారంభించారు. అనంతరం గతేడాది జూన్‌లో అత్యంత బలవర్థకమైన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ ప్రారంభించారు. ఈ బియ్యంలో ఎన్నో పోషక విలువలున్నాయి. వీటితో బహుళ ప్రయోజనాలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రతి నెలా సరుకుల పంపిణీలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులతోపాటు అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ప్రజల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు.



ఎండీయూ వాహనాల ద్వారా ఇంటి వద్దనే రేషన్ తీసుకుంటున్న స్థానికులు

ఫోర్టిఫైడ్ బియ్యంతో ఉపయోగాలు



ఈ బియ్యంతో పాటు 1:100 నిష్పత్తిలో బియ్యంలా ఉండే తెల్లని (ఎఫ్ ఆర్‌కే) గింజలను కలుపుతారు. దీంతో అవి ఫోర్టిఫైడ్ బియ్యంలా మారతాయి. ఈ బియ్యం సాధారణ బియ్యంలానే కనిపిస్తాయి. దీన్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్, బీ12 ఉంటాయి. ఈ రైస్‌తో వండిన అన్నం తింటే రక్త హీనతను, సూక్ష్మ పోషక లోపాలను అరికట్టవచ్చు. ఇవి అన్నంలానే కాకుండా పిండి వంటలు, టిఫిన్స్‌లోనూ వాడుకోవచ్చు.

చాలా మార్పు వచ్చింది



గతేడాది నుంచి మేము ఫోర్టిఫైడ్ బియ్యాన్ని క్రమం తప్పకుండా వాడుతున్నాం. రుచిలో మార్పు ఉంది. ముఖ్యంగా పిల్లలకు మంచిదని చెబుతున్నారు. మా పిల్లలకు కూడా వాడుతున్నాం. దీనిలో ఏదో ప్రత్యేకత ఉంది. గతంతో పోల్చుకుంటే బాగా మార్పు వచ్చింది.

– ఎస్. కనకదుర్గ, గుంటూరు

సమయం ఆదా



గతంలో రేషన్ కోసం బారులు తీరేవారం. రేషన్ దుకాణం కూడా వారికిష్టం వచ్చే సమయంలోనే తెరిచేవారు. ఇప్పుడు వ్యాన్స్‌లో వచ్చి మా ఇంటి వద్దనే రేషన్ అందజేస్తున్నారు. వ్యాన్ సిబ్బంది కూడా ఎంతో మర్యాదగా మాట్లాడుతున్నారు. ఈ విధానం చాలా బాగుంది.

– బి.రమాదేవి, గుంటూరు.

పశ్చిమలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం

నెహ్రూనగర్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పశ్చిమలో మంత్రి విడదల రజిని గెలుపు కోసం ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి అందజేస్తున్న సంక్షేమ పథకాలే ఆయన్ను తిరిగి ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. పశ్చిమలో విడదల రజిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చెప్పుల శ్రీను, చంద్రశేఖర్, మరుబోయిన శివ, కోటేశ్వరరావు, శ్రీను, కోటి పాల్గొన్నారు.




కరపత్రం అందజేస్తున్న నారాయణ ముదిరాజ్



బండ్లమ్మ సేవలో మనో కుటుంబం

పిట్టలవానిపాలెం: చందోలులోని బండ్లమ్మ వారిని గురువారం సినీ గాయకుడు మనో కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్యామలా దండకాన్ని ఆలపించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.

నిమ్మకాయల ధరలు



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3000, గరిష్ట ధర రూ.5500, మోడల్ ధర రూ.4000 వరకు పలికింది.

న్యూస్‌రీల్

ఓటు హక్కుపై పల్లెవెలుగు బస్సులో కలెక్టర్ ప్రచారం



నరసరావుపేట: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్ బుధవారం పల్లెవెలుగు బస్సులో ఓటు హక్కుపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందితో కలసి పల్లె వెలుగు బస్సు ఎక్కి స్వీప్ యాక్టివిటీ, ఓటు హక్కుపై ప్రయాణికులకు వివరించారు. వారితో ముచ్చటిస్తూ ప్లకార్డులను ప్రదర్శించి ఓటు విలువ తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పీడీటీ అధికారి ఎన్‌వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



నరసరావుపేట: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం నరసరావుపేట రూరల్, రొంపిచర్ల పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులు తమ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, గొడవలు జరగడానికి ఆస్కారం ఉన్న గ్రామాల్లోని ఇరువర్గాల వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఇతరులు కూడా ఓటు వేయడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఎవరూ ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తారని అనుమానం కలిగిన వ్యక్తులను బైండోవర్ చేశామని, ఎవరైనా గొడవలు, అల్లర్లలో పాల్గొంటే వారిని నేరుగా జైలుకు పంపుతామని, జరిమానా కూడా విధిస్తామని అన్నారు. కేసులు నమోదు చేయడం వల్ల భవిష్యత్తుతోపాటు పిల్లల భవిష్యత్తు కూడా పాడవుతుందని, కావునా ఎవరు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సీఐ మల్లికార్జునరావు, రూరల్ ఎస్ఐ రోశయ్య, రొంపిచర్ల ఎస్ఐ పాల్ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

యార్డులో 69,876 బస్తాల మిర్చి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 55,964 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 69,876 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.17,800 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 28,712 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 95.39 శాతం



నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు, ఇతరులు అందరికీ ఓటుహక్కు కల్పించేందుకు ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో జిల్లా వ్యాప్తంగా ఐదు రోజుల వ్యవధిలో 18,086 (95.39శాతం) మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ గురువారం ఐదో రోజు కొనసాగింది. జిల్లాలోని ఏడు ఫెసిలిటేటర్ల సెంటర్లలో పోస్టల్ ఓటు పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.







ప్రచార పర్వం

ప్రచారపర్వం తుది దశకు చేరుకుంది. దీంతో పల్నాడు జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వీరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గురువారం సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. నూజెండ్ల మండలంలోని పలు గ్రామాల్లో వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ప్రచారం నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణంలో గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయనపై స్థానికులు పూల వర్షం కురిపించారు.

పల్నాట వైద్య విప్లవం

- రూ.500 కోట్లతో పిడుగురాళ్లలో మెడికల్ కళాశాల
- నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి 200 పడకలకు ఉన్నతీకరణ
- ఇంటింటికి వెళ్లి వైద్యం చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్లు
- ఆరోగ్య సురక్ష క్యాంపులతో ఊరిలోనే అన్ని రకాల వైద్య పరీక్షలు
- గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు
- ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు

వైఎస్సార్ సీపీ పాలనలో ఆరోగ్య రంగంలో భారీ మార్పు



పిడుగురాళ్ల మెడికల్ కళాశాలలో ఓ భవనం



ముప్పాళ్ల మండలం మాదల గ్రామంలో వైద్యం అందిస్తున్న వైద్య సిబ్బంది (ఫైల్)

సాక్షి, నరసరావుపేట: గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పల్నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జిల్లా అభివృద్ధి బాట పట్టింది. ముఖ్యంగా వైద్యరంగంలో పల్నాడు ఎంతో పురోగతి సాధించింది. పేదలు విద్య, వైద్యానికి ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తూ అప్పులపాలవుతారు. పేదలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందేలా వైఎస్ జగన్ ప్రభుత్వ విద్య, వైద్యంలో సమూల మార్పులు తీసుకువచ్చారు. అందులో భాగంగానే పల్నాట మెడికల్ కళాశాల, ఆస్పత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

తుది దశలో మెడికల్ కళాశాల పనులు

విద్యారంగంలో వెనుకబడిన పల్నాడుకు మెడికల్ కాలేజీ వరంగా మారింది. ఇప్పటి వరకు అత్యవసర వైద్యం అవసరమైతే 120 కిలోమీటర్ల దూరంలోని గుంటూరుకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ కళాశాల పూర్తయితే ఆ ఇక్కట్లు ఉండవు. పిడుగురాళ్ల సమీపంలోని కామేపల్లి శివారులో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రూ.550 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ కళాశాల ఏర్పాటుతో 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. నర్సింగ్ కళాశాల, 330 పడకల సూపర్ స్పెషాల్టీ వైద్యసేవలు ఈ ప్రాంత ప్రజలకు చేరువకానున్నాయి.

నాడు–నేడుతో పీహెచ్‌సీల బలోపేతం

ప్రైమరీ హెల్త్ సెంటర్ల బలోపేతానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 32 పీహెచ్‌సీ భవనాలకు రూ.16.97 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. రూ.12.52 కోట్లతో 8 కొత్త భవనాల నిర్మాణం చేపట్టారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఏ మాత్రం తీసిపోకుండా పీహెచ్‌సీల్లో వసతులు సమకూరాయి. మరోవైపు పీహెచ్‌సీల్లో ప్రజలకు వైద్య సేవల కల్పనలో లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టారు. ప్రతి ఆస్పత్రిలో సిటిజన్ చార్టర్ విధిగా అమలవుతోంది. 60 రకాలకుపైగా వైద్య పరీక్షలన్నీ అక్కడే జరిగేలా అన్ని ఆస్పత్రుల్లో మౌలిక వసతులతో కూడిన ల్యాబ్‌లు అందుబాటులో ఉంటున్నాయి. ప్రస్తుతం 240 రకాల అత్యవసర మందులు పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంటున్నాయి. అలాగే 24 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నతీకరించబడ్డాయి.

విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

జిల్లాలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు 306 మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటికే 180 భవనాలు పూర్తిఅయ్యాయి. మిగిలిన చోట్ల అద్దె భవనాల్లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు పనిచేస్తున్నాయి. పీహెచ్‌సీలకు వెళ్ల లేని చిన్న రుగ్మతలకు ఇక్కడ మెరుగైన వైద్యం అందుతోంది. జిల్లాలో 32 సంచార వాహనాల (104), 108 వాహనాలు 31, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లు 11 అనునిత్యం సేవలు అందిస్తున్నాయి. 104 నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా 3,237 జబ్బులకు పూర్తి ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా జిల్లాలో 427 క్యాంపులు నిర్వహించి 2,87,674 మందికి వైద్య సేవలు అందించారు. ఇందులో 3,182 మందిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేసి వైద్యం ఉచితంగా అందించారు.

నరసరావుపేటలో 200 పడకల ఆసుపత్రి

నరసరావుపేటలో 200 పడకల వైఎస్సార్ ప్రభుత్వ జిల్లా వైద్యశాల జిల్లాకే తలమానికమైంది. అన్ని వసతులతో నిర్వహిస్తున్న ఈ ఆసుపత్రిలో రోజుకు సుమారు వెయ్యి మంది వరకు ఓపీ సేవలు పొందుతున్నారు. ఈ ప్రభుత్వ హయాంలో లిఫ్ట్, ర్యాంపు, 200 పడకలు, ఆక్సిజన్ ప్లాంట్ సీవరేజ్ ట్రీట్మెంట్, తాగునీటి వసతి వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. 15 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 35 మంది జనరల్ ఫిజిషియన్లు, 120 మంది నర్సులు, ఇతర సిబ్బంది నిత్యం సేవలందిస్తున్నారు.



నరసరావుపేట 200 పడకల వైఎస్సార్ ప్రభుత్వ జిల్లా వైద్యశాల

ఇంటి వద్దే పరీక్షలు చేసి, మందులు ఇస్తున్నారు...



వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతో గొప్పది. నాకు ఇంటి వద్దే బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నెలకు సరిపడా బీపీ మందులు ఉచితంగా ఇస్తున్నారు. సాధారణ పరీక్షలలో భాగంగా ఈసీజీ చేసి గుండెలో చిన్న సమస్య ఉందని చెప్పారు.

– కాశిన నెమలయ్య, మాదల గ్రామం, ముప్పాళ్ల మండలం

మెడికల్ కళాశాలతో ఈ ప్రాంతానికి ఎంతో మేలు



పిడుగురాళ్ల మెడికల్ కళాశాలతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతున్నాయి. నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది. గతంలో ఆరోగ్యం బాగలేకపోతే గుంటూరు, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి తప్పుతోంది. పల్నాడులో పిడుగురాళ్ల లాంటి ప్రాంతాలకు మెడికల్ కళాశాల వస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఈ ప్రభుత్వంలో గ్రామస్థాయి నుంచి ప్రతి దశలో వైద్యరంగంలో సమూల మార్పులు జరిగాయి.

–మలవరపు విజయ్, మిలటరీ కాలనీ, పిడుగురాళ్ల

నేడు మంగళగిరికి సీఎం వైఎస్ జగన్

- పాత బస్టాండ్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ
- నిడమర్రు రైల్వేగేటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు
- సభ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి లావణ్యల పిలుపు



హెలిప్యాడ్ స్థలంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మంగళగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంగళగిరిలో జరగనున్న భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. పాతబస్టాండ్ సెంటర్‌లో నిర్వహించనున్న బహిరంగసభలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యలు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పాతబస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ ప్రారంభమవుతుందని తెలిపారు.

హెలిప్యాడ్ స్థల పరిశీలన..

సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో నిడమర్రు రైల్వేగేటు పాత డంపింగ్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన స్థలంలో హెలిప్యాడ్‌ను ఉన్నతాధికారులు పరిశీలించారు. అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు.

సీఎం జగన్‌కు ఓటేసి రుణం తీర్చుకోవాలి

- కాపుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- వంగవీటి రంగాను చంపింది టీడీపీ గుండాలే
- ఆత్మీయ సమావేశంలో వెల్లడించిన వంగవీటి నరేంద్ర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, పక్కన వంగవీటి నరేంద్ర, చందు సాంబశివరావు

నరసరావుపేట: ఐదేళ్లుగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కాపులు మళ్లీ ఓటువేసి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జమిందారు ఫంక్షన్ హాలులో కనీసవేతన చట్టం అమలు జిల్లా సభ్యులు రామిశెట్టి కొండ, పార్టీ జిల్లా కోశాధికారి ఎన్‌కే ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు, తెలగ, బలిజ ఆత్మీయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సినీ అభిమానం వేరు, రాజకీయం వేరు అన్నారు. పవన్ కల్యాణ్‌పై అభిమానం ఉండొచ్చునని, అతనికి ముఖ్యమంత్రి పదవిలో వాటా ఇచ్చి ఉంటే కాపులు అతడికి ఓటువేయటంలో ధర్మం ఉందన్నారు. చంద్రబాబునాయుడు జైలులో ఉండగా టీడీపీ చనిపోయే దశకు వచ్చిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీని బతికించాడన్నారు. బతికించిన పవన్‌కు కనీసంగా 40సీట్లు, సీఎం పదవి ఇవ్వాల్సి ఉండగా 21 సీట్లు ఇచ్చి వాటిలో పది సీట్ల వరకు టీడీపీ వారినే పోటీ చేయిస్తున్నాడన్నారు. అతడిని రాజకీయంగా వాడుకుంటున్నాడే కాని అతడికి న్యాయం చేయాలనే ఆలోచన బాబుకు లేదన్నారు. కాపు నేస్తం చంద్రబాబు ఏనాడు ఇవ్వలేదన్నారు. డెప్యూటీ సీఎం పదవితోపాటు మంత్రివర్గంలో ఐదుగురు కాపులకు సీఎం జగన్ అవకాశం ఇచ్చారన్నారు. కాపులకు రిజర్వేషన్ కోసం ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేస్తే పోలీసులచేత చంద్రబాబు అవమానింపచేశాడన్నారు. రైలు దగ్ధం చేయించాడన్నారు. ఆ సమయంలో పెట్టిన కేసులను సీఎం జగన్ రద్దు చేయించాడని గుర్తు చేశారు. ఎంపీగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, తనకు ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. విజయవాడ వైఎస్సార్ సీపీ కాపు నాయకుడు వంగవీటి నరేంద్ర మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగాను అతి కిరాతకంగా టీడీపీ గుండాలు చంపారని అన్నారు. తమతోపాటు వంగవీటి అనుచరులపై కేసులు పెట్టించి చదువులు ముందుకు సాగకుండా చేశారన్నారు. జనసేన తరఫున పోటీచేసేందుకు టీడీపీకి చెందిన కాపు నాయకులకే సీట్లు దక్కాయన్నారు. సీఎం జగన్ కాపులకు ఇళ్లపట్టాలు, కాపునేస్తంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. సంక్షేమం అందజేసిన సీఎం జగన్‌పై కాపులు విశ్వాసం చూపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డిని గెలిపించుకుంటే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు(లాలుపురం రాము) మాట్లాడుతూ కుల వివక్షలేని వ్యక్తి సీఎం జగన్ అన్నారు. కాపులకు సీఎం జగన్ పాలనలోనే రక్షణ ఉంటుందనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. సీనియర్ నాయకులు చందు సాంబశివరావు, గాలం కోటేశ్వరరావు, ఉప్పాల శ్రీనివాసరావు, కంచర్ల రామకోటేశ్వరరావు, నిమ్మిశెట్టి తిప్పరయ్య, ఐలా ఉమాలు, బండి వాసంతి, కోవూరి నాగరాజు, బొబ్బిలి నాయుడు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో సంక్షేమ సవ్వడి

- నాడు–నేడు కింద పాఠశాలల అభివృద్ధి
- అర్బన్ హెల్త్ సెంటర్లలో సకల సౌకర్యాలు

ఇదిగో.. మార్పు



సర్వాంగ సుందరంగా సత్తెనపల్లి ఏరియా వైద్యశాల

సత్తెనపల్లి: సత్తెనపల్లి మున్సిపాలిటీగా ఆవిర్భవించి 40 ఏళ్లు పూర్తయింది. తొలుత 17 వార్డులు, 30వేల జనాభాతో మూడో గ్రేడ్ మున్సిపాలిటీగా ప్రస్థానం మొదలైంది. ప్రస్తుతం 31 వార్డులతో 56,663 మంది జనాభాతో రెండో గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. ఈ మున్సిపాలిటీకి ఇప్పటి వరకు నలుగురు చైర్మన్లు పాలించారు. వీరిలో వెలుగూరి విజయవెంకటలక్ష్మీ నారాయణ, కొడాలి ఉమాదేవి, కొల్లిపర కాశీవిశ్వనాథం, గంటా సరస్వతి, యెల్లినేడి రామస్వామిలు పాలించారు. ముగ్గురు ఆర్యవైశ్యులు కాగా, ఒక్కరు బీసీ, ఒక్కరు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు. రెండో సారి పాలించే అవకాశం ఇప్పటి వరకు ఎవరికి రాలేదు. ప్రస్తుతం చల్లంచర్ల లక్ష్మీతులసీ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. ఈమె ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన వారు.

పట్టణంలో రూ.367.96 కోట్లతో సంక్షేమాభివృద్ధి

పట్టణంలో మునుపెన్నడూ లేని విధంగా రూ.367,96,82,268తో సంక్షేమాభివృద్ధి చేపట్టారు. 29 సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ కింద 67,876 మందికి రూ.216,77,69, 454 లబ్ధి చేకూరగా .. నాన్ డీబీటీ కింద 14,495 మందికి రూ.124,98,55,656 లబ్ధి చేకూరింది. డీబీటీ, నాన్‌డీబీటీ కింద 82,371 మందికి రూ.341,76,25,110 లబ్ధి చేకూరింది. ఇక అభివృద్ధి విషయానికి వస్తే రూ.262,05,7,158 ఖర్చు చేశారు. వీటిల్లో ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలో 30 ఏళ్లుగా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్‌ల్లోని చెత్తా చెదారాన్ని శాస్త్రీయ పద్ధతిలో తొలగించారు. ఏరియా వైద్యశాల అభివృద్ధితోపాటు రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. నాడు–నేడు కింద పాఠశాలల రూపురేఖలు మార్చారు. మూడు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ భవనాలను నిర్మించారు. మార్కెట్ యార్డ్ వద్ద అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను నిర్మించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా 14వ వార్డులో రెండు మున్సిపల్ కాంప్లెక్స్‌లు నిర్మించారు. జిల్లిపరిషత్ గెస్ట్‌హౌస్ చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ముస్లింలకు మసీదు స్థలానికి ప్రత్యేకంగా హక్కులు కల్పించారు. చెక్‌పోస్ట్ వద్ద ముస్లింసోదరులకు గదుల నిర్మాణం చేపట్టారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు ... ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు.



ఆకట్టుకుంటున్న డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ భవనం



పట్టణంలోని పార్క్ ఏరియాలో నిర్మించిన సచివాలయ భవనం

ప్రజల నమ్మకం జగనన్న

నకరికల్లు: నిఖార్సైన నమ్మకానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ..నయవంచనకు చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్లు అని జలవనరుల శాఖమంత్రి , సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్ వ్యాఖ్యానించారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గుండ్లపల్లి, చల్లగుండ్ల, చీమలమర్రి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ నకరికల్లు మండలంలో గుండ్లపల్లి గ్రామం వైఎస్సార్‌సీపీకి అత్యధిక మెజారిటీనిచ్చే గ్రామమన్నారు. గతంకన్నా ఈసారి భారీ మెజారిటీని పెంచాలని గ్రామస్తులను కోరారు. ప్రజల నమ్మకం జగనన్న పైనేనని, గెలిచేది వైఎస్సార్‌సీపీ అని అన్నారు. అన్నివర్గాలను లబ్ధి చేకూరుస్తున్న మేనిఫెస్టో వైఎస్సార్‌సీపీ దన్నారు. అబద్ధాలు, మాయమాటలతో కూడిన మేనిఫెస్టో చంద్రబాబుదని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేచారపు అనురాధ, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బిబాషా, సర్పంచ్‌లు జూపల్లి మోషె, అరవా ఆదిలక్ష్మీ నాగేశ్వరరావు, కొత్తపల్లి ప్రసాద్, యూత్ అధ్యక్షుడు గుత్తికొండ నన్నేసా, పాశం పాపిరెడ్డి, నకరికంటి కరిముల్లా, సొసైటి అధ్యక్షులు మేడికొండ మస్తాన్‌రెడ్డి, కావేటి రామారావు, వంగా రాజారెడ్డి, ఎంపీటీసి సభ్యులు తిరుమలశెట్టి సాంబయ్య, జక్కిరెడ్డి కోటిరెడ్డి, అంజిరెడ్డి, రేమిడిచర్ల కాశి, దాచేపల్లి సైదాబి అబ్దుల్, దేవరశెట్టి శ్రీనివాసరావు, చిమటానాగాంజనేయులు, కొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 40 కుటుంబాలు చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో కాసు అభిరామ్

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మందా యాకోబు, మందా యోహాను, చల్లగుండ్ల పాపారావుల ఆధ్వర్యంలో 7వ వార్డుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా కాసు అభిరామ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భవనాశి యల్లారావు, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, బంకా శివనాగ్ ఉన్నారు.

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

- మన భవిష్యత్తును మరింత సుసంపన్నం చేసుకుందాం
- వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న మిరియాల, లక్ష్మీపురం గ్రామ ప్రజలు

కారెంపూడి: విశ్వసనీయత కలిగిన నేత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుని పేదల భవిష్యత్తును సుసంపన్నం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి పి. అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని లక్ష్మీపురం, మిరియాల గ్రామాల్లో గురువారం రాత్రి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార వాహనంపై నుంచి రోడ్ షో నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. వేలాదిగా పార్టీ శ్రేణులు వెంట రాగా ప్రచారం అట్టహాసంగా ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ చంద్రబాబు గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని ఘనుడని, ఆయన మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే అండగా ఉండి పేదల భవిష్యత్తును మరింత సుసంపన్నం చేసుకుందామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గడపకు లక్షలాది రూపాయల మేర లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఇప్పుడు మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రెట్టింపు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు విద్యా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే, అనిల్‌కుమార్ యాదవ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా అపూర్వ స్వాగతంతో నీరాజనాలు పలికారు. మండల ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు వేలాదిగా పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పీఆర్కే

ఈసారి కూడా గెలుపు నాదే

- ప్రజల నాయకుడుగా ఉంటూ ఓటమి చూడలేదు
- ఏనాడూ ఫ్యాక్షన్ ను ప్రోత్సహించలేదు
- ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతో దాడులు
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సాక్షి ఇంటర్వ్యూ

మాచర్ల: ప్రజలకు మంచి చేస్తే వారే వారికి కావాల్సిన నాయకుడిని ఎన్నుకుంటారు. మంచి పనులు చేసిన వారిని జీవితాంతం గుర్తుంచుకుంటారు. రాజకీయాల్లో గెలుపుఓటములు నేతలకు కొత్త కాకపోయిన ప్రతి సారీ ఎన్నికల్లో గెలవాలనే కోరుకుంటారు. ప్రజానాయకుడిగా ఓటమిని చవిచూడని నేతగా మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం ఆయన దినచర్య. నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నాలుగు సార్లు పోటీ చేసి తిరుగులేని విజయం సాధించి ఐదవసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాచర్ల నియోజక వర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న : రాజకీయాల్లోకి ఎలా రావాలనిపించింది. ముందుగా ఎవరు రాజకీయాల్లోకి వచ్చారు?

జవాబు : మా కుటుంబం రాజకీయ వారసత్వపు కుటుంబం. ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున మా బాబాయి సుందరరామిరెడ్డి 1994లో పోటీ చేశారు.

ప్రశ్న : మీ కన్నా ముందు ఎవరైనా ఎమ్మెల్యేగా గెలుపొందారా. మీరు రాజకీయాలలోకి ఎప్పుడు ప్రవేశించారు?

జవాబు : మరో బాబాయి పిన్నెల్లి లక్ష్మారెడ్డి రాజకీయంలో రాణించి ఎమ్మెల్యే అయ్యారు.మూడు దశాబ్దాల క్రితం కాలేజీలో చదువుకునేటప్పుడు కాలేజీలో ఎన్నికలు చూశాను. అప్పటి నుంచి రాజకీయాల మీద ఆసక్తి పెరిగింది.

ప్రశ్న : ఇంత వరకు మీరు ఓటమిని చవిచూశారా. ఈసారి మీ మీద వ్యతిరేకత వల్ల ఓడిపోతారని ప్రచారం జరుగుతోంది?

జవాబు : 2006 జెడ్పీటీసీ నుంచి ఇప్పటి వరకు ఎప్పుడూ ఓటమి చూడలేదు. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నా. గిట్టనివారు ప్రతిసారి ఇలానే చెబుతారు. కోట్ల రూపాయలు వెదజల్లుతారు. ఓట్లు కొంటారు.అమ్ముడుపోయే నాయకులతో దుష్ప్రచారం చేస్తారు. నేను ఎవరికీ భయపడలేదు. నాకు ప్రజలు, సీఎం జగన్, దేవుని ఆశీస్సులున్నాయి.

ప్రశ్న : ప్రస్తుత ఫ్యాక్షన్ గొడవల పై మీ అభిప్రాయమేంటి?

జవాబు : ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతో గొడవలు చేస్తున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రచారం చేసుకుంటున్న వారి పై దాడి చేసే నీచస్థాయికి దిగజారారు. మా కుటుంబ చరిత్రలో ఇంత వరకు ఆడవాళ్ళపై దాడి చేసిన చరిత్ర లేదు. శిరిగిరిపాడు గ్రామంలో నా సతీమణి, నా అక్క చెల్లెమ్మల పై దాడులు అత్యంత దురదృష్టకరం. ఇంత నీచ రాజకీయాలు నేను చూస్తాననుకోలేదు.

ప్రశ్న : బ్రహ్మారెడ్డి నేనే పీఆర్కే కి సరైన పోటీ అని చెబుతున్నారు?

జవాబు : ఆయన ఇప్పటికే రెండు సార్లు మా కుటుంబం పై ఓడిపోయారు. మూడోసారి అభ్యర్థిగా వచ్చి రోజూ ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో ఉద్రిక్తతలు సృష్టించి దారుణంగా వ్యవహరిస్తూ మీడియాను అడ్డం పెట్టుకుని లబ్ధి పొందాలని చూస్తున్నారు. కానీ ప్రజలు బుద్ధి చెప్పి మళ్ళీ ఆయనను గుంటూరుకు తరిమికొడతారు.

పూర్తయిన పోస్టల్ బ్యాలెట్ రీ పోలింగ్

- నూరు శాతం హోం ఓటింగ్
- ఫారం–బి12 ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు



గణపవరంలో హోం ఓటింగ్‌లో ఓటు వేస్తున్న వృద్ధుడు

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారంతో పూర్తయింది. ఈ నెల 5న ఆదివారం జరిగిన పోలింగ్‌లో ఎంపీ స్థానం ఓటింగ్‌లో తప్పిదం జరిగిన విషయం విదితమే. అప్పుడు 1219 ఓట్లు పోలవగా రీపోలింగ్‌లో 1187 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మిగిలిన 32 ఓట్లు పోలవ్వలేదు. రీపోలింగ్‌లో తొలిరోజు 947 ఓట్లు పోలవగా గురువారం రెండో రోజు 240 ఓట్లు పోలయ్యాయి. 56 మంది ఫారం–బి12 ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నూరుశాతం విజయవంతమైన హోం ఓటింగ్ : చిలకలూరిపేట నియోజకవర్గంలో 159 మంది హోం ఓటింగ్‌కు బీఎల్‌వోల ద్వారా దరఖాస్తు చేసుకున్న విషయం విదితమే. తొలిరోజు 69 మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోగా, రెండో రోజు గురువారం 87 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిబ్బంది ప్రత్యేక వాహనం ద్వారా వారి గృహాలకు చేరుకుని ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. వీరిలో ఒకరు మరణించగా, మరో ఇద్దరు ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఆ 32 ఓట్లు ఎలా : ఈ నెల 5న ఎంపీ స్థానానికి జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో 1219 మంది ఓటేసిన విషయం విదితమే. అధికారులు చేసిన తప్పిదానికి బుధ, గురువారాల్లో ఎంపీ స్థానానికి జరిగిన రీపోలింగ్‌లో 1219 మందికి గాను 32 మంది ఓటింగ్‌కు హాజరుకాలేదు. కౌంటింగ్ సమయంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఓట్లలో తేడా రానున్నందున, పోల్ కాని 32 మంది ఓటు వేసేలా శుక్రవారం అధికారులు మరో అవకాశం కల్పిస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి నారదముని, ఏఈఆర్వోలు గోవిందరావు, జ్వాలానరసింహం, అఫ్రిపున్నిసాబేగం పర్యవేక్షించారు. నాదెండ్ల ఇన్‌చార్జి తహశీల్దార్‌గా అఫ్రిపున్నిసాబేగం : ఈ నెల 5 న జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అధికారుల తప్పిదం కారణంగా రీపోలింగ్ నిర్వహించారు. ఇందుకు బాధ్యుడిగా నాదెండ్ల తహశీల్దార్, ఏఈఆర్వో డీవీబీ వరకుమార్‌ను జిల్లా కలెక్టర్ శివశంకర్ సస్పెండ్ చేసిన సంగతి విదితమే. ఈయన స్థానంలో యడ్లపాడు తహశీల్దార్, ఏఈఆర్వో అఫ్రిపున్నిసాబేగంను ఇన్‌చార్జిగా నియమించారు.

బెస్ట్ రెసిడెన్షియల్ కాలనీగా తీర్చిదిద్దుతాం



ఆక్స్‌ఫర్డ్ రెసిడెన్షియల్ నందు ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆక్స్‌ఫర్డ్ రెసిడెన్షియల్ కాలనీ వాసులు

పిడుగురాళ్ల: పల్నాడు జిల్లాల్లోనే బెస్ట్ రెసిడెన్షియల్ కాలనీగా ఆక్స్‌ఫర్డ్‌ని ఒక్క సంవత్సరంలోనే చేయబోతున్నామని వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణ శివారులోని ఆక్స్‌ఫర్డ్ రెసిడెన్షియల్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆక్స్‌ఫర్డ్ రెసిడెన్షియల్‌లో నివసించే ప్రజలంతా వ్యాపారస్తులేనని, వారు జానపాడు రైల్వే బ్రిడ్జి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, దీనిని గమనించే తాము రూ. 52 కోట్లతో రైల్వే గేటు వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయని, వచ్చే 12 నెలల్లో రైల్వే బ్రిడ్జి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామన్నారు. అదేవిధంగా ఆక్స్‌ఫర్డ్ కాలనీ జానపాడు పరిధిలో ఉండటం వలన జానపాడు గ్రామానికి రూ. 4 కోట్లు కేటాయించిన ఇంటింటికి మంచినీటి అందిస్తున్నామని, దీనిలోనే రూ. 70, రూ. 80 లక్షలు ఖర్చు చేసి ప్రతి అపార్టుమెంట్‌లోని ఇంటింటికి పైపులైన్ ద్వారా కృష్ణా జలాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ అశోక్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు మలబార్ హనిమిరెడ్డి, ముడేల రవీంద్రారెడ్డి, బోయా శ్రీనివాస్‌రెడ్డి, గున్నంరెడ్డి రమణారెడ్డి, పోట్లవల్లి నాగిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి, పిచ్చిరెడ్డి, అక్కింరెడ్డి, బ్రహ్మం, సాంబశివరావు, గురజాల నియోజకవర్గ యూత్ నాయకుడు గొట్టిముక్కల పవన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా కృషిచేయాలి

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- తుమ్మకోటలో 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌లో చేరిక



వైఎస్సార్ సీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: గ్రామంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులందరితో కలిసి సమిష్టిగా కృషి చేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ప్రభుత్వ విప్,మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని తుమ్మకోట గ్రామంలో 20 కుటుంబాల వారికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి ప్రభుత్వ విప్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నా మనసులో పెట్టుకోకుండా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మే 13 న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మీరావత్ నలబాలునాయక్, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మాజీ సర్పంచ్ పోట్ల ముత్తయ్య, సొసైటీ అధ్యక్షులు మేకల మల్లయ్య, ఎంపీటీసీలు షేక్ షైదా, షేక్ జానీభాష, నేతలు పోట్ల శ్రీనివాసరావు, కారంపూడి నన్నె, కర్రా సత్యానందం, మహ్మద్ షరీఫ్, మేకల గోపి, షేక్ సైదావలి, ముక్కా శ్రీను తదితరులున్నారు.

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు

గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

గురజాల: చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసు మాట్లాడుతూ గతంలో నిరుద్యోగభృతి ఇస్తామని, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు మాటతప్పారన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా కాలంలో కూడా సంక్షేమ పథకాలు మన ఇంటికి వచ్చేలా చూసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రెండు నాల్కల ధోరణితో మాట్లాడే వ్యక్తి చంద్రబాబు అని, ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి జగన్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కేవలం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమన్నారు. ముందుగా గంగమ్మ గుడి, ఆంజనేయ స్వామి, భవనారుషీ, వేణుగోపాల స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎస్సీ కాలనీలో తిరిగి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, కొమ్మినేని బుజ్జి, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ, సీనియర్ నాయకులు వేముల చలమయ్య, కావూరి అంజిబాబు, సర్పంచ్ బత్తుల ప్రసాద్, పి ముక్కంటి, పి సాంబయ్య, జి అలేఖ, పోట్ల సత్యనారాయణ, బత్తుల తిమ్మరాజు, జమ్మిగుంపుల నాగేశ్వరరావు, సాంబశివరావు, పి మరియదాసు, సాగర్ బాబు, వై వెంకటేశ్వర్లు, ఎ నారాయణ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం

మాచర్ల: అట్టడుగు వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగించిన జగనన్నకు మరోసారి అండగా నిలిచి సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పరచుకుందామని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని 7వ వార్డు లో ప్రభుత్వ విప్ పిఆర్కే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో వార్డుకు చెందిన 20 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను వెచ్చించి గ్రామాల్లోనే సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే అధికారం తీసుకువచ్చి సంక్షేమ పాలన అందించిన జగనన్నను మళ్ళీ సీఎంగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, కౌన్సిలర్ మందా సంతోష్, వేముల కళ్యాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.

మోసాలు, అబద్ధాల చంద్రబాబూ...
భూమిని లాగేసుకోవడమంటే ఇదే..

- టీడీపీ హయాంలో అమరావతిలో జరిగిందదే
- పేదల భూముల విస్తీర్ణం తగ్గించి పెద్దలకు కలిపేసి...
- ప్రభుత్వ ఆస్తులూ బాబు సామాజిక వర్గీయుల పరం
- తుళ్లూరు మండలం నెక్కల్లుపై ఓ లుక్కేద్దామా...

గద్దలైనా, రాబందులైనా కళేబరాలను పీక్కుతింటాయి. జీవంతో ఉన్నవాటిని తినాలంటే కష్టపడి, వేటాడి చంపిన తరువాతే ఆరగిస్తాయి. కానీ, అమరావతి రాజధాని పేరిట జరిగిన భూ దందాను పరిశీలిస్తే గద్దలు, రాబందులు మేలైనవేమో అనిపిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు విభిన్న వర్గాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులను బెదిరించి, అధికారుల సహకారంతో రికార్డులు మార్చేసి భూములను లాగేసుకున్నారు. బతికుండగానే వారిని మానసికంగా, ఆర్థికంగా చంపేశారు. ఇప్పటికీ పలువురు జీవచ్ఛవాలుగా ఉన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామంలో జరిగిన భూదందా వ్యవహారాలను పరిశీలిస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్టు విషయంలో టీడీపీ, దాని అను'కుల' పచ్చమీడియా ఎందుకంత రాద్ధాంతం చేస్తుందో తేటతెల్లమవుతుంది.

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: చిన్న, సన్నకారు, పేద రైతుల భూములను లాగేసుకోవడం ఎలాగో తెలుసుకోవాలంటే గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామాన్ని సందర్శించాలి. ప్రభుత్వ ఆస్తులను తమ ఆస్తులుగా రికార్డుల్లోకి ఎక్కించుకుని వాటినే ప్రభుత్వానికి ఇచ్చేసి లబ్ధి పొందడం ఎలాగో అవగాహనకు రావాలన్నా ఈ గ్రామాన్నే మోడల్‌గా ఎంచుకోవాలి. కానీ ఇలాంటి దుర్మార్గాలు చోటుచేసుకోవాలంటే చంద్రబాబునాయుడు అధికారంలో ఉండాలి. తిమ్మిని బమ్మిని చేయాలన్నా, నిజాన్ని అబద్ధంగా చెప్పాలన్నా, అబద్ధాన్ని నిజంగా నమ్మించాలన్నా పచ్చమీడియా తోడుగా బాబుకే సాధ్యం. తను, తన సామాజికవర్గం రియల్ వ్యాపారానికి, అడ్డదిడ్డంగా సొమ్ము చేసుకోవడానికి, నిస్సిగ్గుగా ప్రపంచ స్థాయి రాజధానిగా 'అమరావతి' ఎదుగుతుందంటూ తప్పుడు ప్రచారం సాగించిన ప్రాంతంలో ఎన్నెన్ని భూఅక్రమాలో, దుర్మార్గాలో.



నెక్కల్లు గ్రామ ముఖద్వారం

నెక్కల్లుపై ఓ లుక్కేయాల్సిందే...

- రాజధాని అమరావతి పేరిట జరిగిన భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)లో సర్వే సమయంలోనే అనేక మోసాలు చోటుచేసుకున్నాయి. ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు, వారి ఎమ్మెల్యే మొదలు ఆనాటి ప్రభుత్వ పెద్దల వరకు ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్, దేవదాయ, వక్ఫ్ ఆస్తులతోపాటు వాగులు, వంకలు, కుంటలు, చెరువులు, చేద బావులు, రోడ్లు, చివరకు శ్మశాన స్థలాలను తమ పేరిట కలిపేసుకుని లబ్ధి పొందారు.
- పేదలకు చెందిన ఒక ఎకరంలో రెండు నుంచి 70 సెంట్ల వరకు సర్వేలో అక్రమంగా తగ్గించేసి బాబు సామాజిక వర్గానికి చెందిన స్థానిక నాయకులు కలిపేసుకున్నారు. వారికి అప్పటి సీఆర్‌డీఏ అధికారులు, టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, అధిష్టానం పెద్దలు తోడయ్యారు. రాజధాని నిర్మాణానికి తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లోని 29 గ్రామాల్లో వేలాది ఎకరాల భూసమీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. ల్యాండ్ పూలింగ్‌కు భూమి ఇవ్వకపోతే అది అలాగే మిగిలిపోతుంది. ఎందుకూ పనికిరాదు. ఎలాగైనా ప్రభుత్వం లాగేసుకుంటుందని బెదిరించారు. సీఆర్‌డీఏ పర్యవేక్షణలో నెక్కల్లులో జరిగిన సర్వేల్లో మోసాలు కోకొల్లలు. ఇలాంటి పరిస్థితులే ఇతర గ్రామాల్లోనూ లెక్కకు మిక్కిలి జరిగాయి.
- బీసీ సామాజికవర్గానికి చెందిన గుమ్మా సదాశివరావుకు సర్వే నెంబరు 157బీలో 1.41 ఎకరాలు ఉండగా 1.32 ఎకరాలు మాత్రమే ఉందని తేల్చారు. అదే సర్వే నెంబరులో గుమ్మా కాటంరాజుకు 1.41 ఎకరాలు ఉండగా 97 సెంట్లు మాత్రమే ఉందని నిర్ధారించారు. వీరిద్దరికి 2.82 ఎకరాలలో 51 సెంట్లు లేనట్లు తేల్చేశారు.
- అలాగే మాడపాటి వీరరాఘవయ్యకు 14 సెంట్లు, తాటి పాండురంగారావుకు 26 సెంట్లకు కోతపడింది. గుమ్మా బుల్లిబాబు, ముప్పూరి వెంకటేశ్వరరావు, మాపూరి నరసింహారావు... ఇలా నెక్కల్లుకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన దాదాపు 30కి పైగా కుటుంబాల వారికి భూ విస్తీర్ణంలో మోసం జరిగింది.

రావెలతోపాటు అధికారిపై కేసు, అరెస్టు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్కటిగా బయటకు రావడం ఆరంభమయ్యాయి. 'సాక్షి' సాక్ష్యాలతో వెలుగులోకి తెచ్చింది. పేదల ఫిర్యాదులతో కేసులు నమోదు చేసి విచారించడంతో అనేక దురాగతాలు వెలుగుచూశాయి. టీడీపీ నాయకుడు రావెల గోపాలకృష్ణకు, ఇతరులకు తప్పుడు రికార్డులు సృష్టించి సహకరించిన అప్పటి సీఆర్‌డీఏ నెక్కల్లు డిప్యూటీ కలెక్టర్ మాధురిని పోలీసులు అరెస్టు చేశారు. వేలాది చదరపు గజాల ప్లాట్లను కేటాయించడం, రూ.5.26 లక్షల కౌలు చెల్లించడాన్ని పోలీసులు గుర్తించడంతో ఆమెకు అప్పట్లో 14 రోజులు రిమాండ్‌ను జడ్జి విధించారు.

చెక్‌డ్యాం, కుంట, చెరువు, రోడ్డు ఏదైనా ఆక్రమణే

టీడీపీ నేత రావెల గోపాలకృష్ణకు

అమరావతి రాజధాని ప్రకటనకు ముందు నెక్కల్లు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రావెల గోపాలకృష్ణకు ఉన్న వాస్తవ భూమికి, ఆ తరువాత ఆయన ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన భూ విస్తీర్ణానికి చాలా తేడా ఉండటాన్ని గ్రామస్తులు రికార్డులను తొలుత పరిశీలించి తెలుసుకున్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు చెందిన భూముల వాస్తవ విస్తీర్ణం తగ్గి రావెలకు 3.11 ఎకరాలు ఒక ఖాతాలోనే పెరగడాన్ని గుర్తించారు. తమకు జరిగిన మోసాలను తుళ్లూరు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లడంతో పోలీస్ కేసు కూడా రావెలపై నమోదైంది. ఈయనకు అప్పటి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సహకారం మెండుగా ఉంది. రావెలతోపాటు ఆయన బంధువులకు, సామాజికవర్గానికి చెందిన వారికి సైతం పేదల భూమి దక్కేలా అధికారులు వ్యవహరించారు. వివిధ సర్వే నెంబర్లలోని 4.59 ఎకరాలను పేదలకు తగ్గించేసి రామినేని మల్లేశ్వరి, రామినేని సుబ్బారావు, రామినేని మురళి, కాకా రాఘవయ్య, వై.వెంకటరావులకు రాసిచ్చేశారు.

- నెక్కల్లులోని స.నెం: 54లో నిర్మితమైన చెక్ డ్యాంకు చెందిన 1.24 ఎకరాలు పరులపాలైంది.
- స.నెం:159లోని కోమటిగుంట (చిన్నచెరువు)కు చెందిన 77 సెంట్లను పూలింగ్ కింద ఇచ్చి ప్లాట్లను పొందారు.
- స.నెం: 162లో కొండవాగు పరిధిలోని 93 సెంట్లను ఆక్రమించి భూ సమీకరణ కింద ఇచ్చేశారు.
- స.నెం: 105లో రోడ్డు (బొమ్మలరోడ్డు)ఉంది. 1.15 ఎకరాలను డి.కె.పట్టాగా పొంది పూలింగ్‌కు ఇచ్చేశారు.
- స.నెం: 88లో గ్రామ ఊరచెరువు ఉంది. ఇందులో 31.50 సెంట్లు చేజిక్కించుకుని పూలింగ్ కింద ఇచ్చి లబ్ధి పొందారు. ఇలాంటివి వెలుగులోకి రానివి ఉన్నాయని గ్రామస్తులు 'సాక్షి'కి వివరించారు.

- నెక్కల్లులో బీసీ వర్గానికి చెందిన 83 సంవత్సరాల గంగారపు రత్తమ్మ, 76 ఏళ్ల బడిగంచుల కొండమ్మ స్వయానా అక్కచెల్లెళ్లు. సర్వేనెంబరు 164డి లో ఒక్కొక్కరికి 1.10 ఎకరాలు చొప్పున ఇద్దరికి 2.20 ఎకరాలు ఉంది. సర్వే నెంబరు 163లో పదేసి సెంట్లు చొప్పున ఇరువురికి 20 సెంట్లు ఉంది. మొత్తం వెరసి 2.40 ఎకరాలలో 91 సెంట్లను సర్వే సమయంలో తగ్గించేశారు.
- గుమ్మా సీతారావమ్మ (80) కు స.నెం: 133లో ఎకరం ఉండగా 82 సెంట్లు, 160సిలో 56 సెంట్లకుగాను 50, 166లో రెండు సెంట్లు తగ్గించిన అధికారులు మొత్తంగా 26 సెంట్లు కోత వేశారు. భూ విస్తీర్ణం తగ్గిపోయిందనే మనోవేదనతో తన తల్లి గుండె ఆగి చనిపోయిందని గుమ్మా వెంకట్రావు వాపోయారు. బీసీ వర్గానికి చెందిన తమ మాటలు ఎవరి చెవికెక్కలేదని వాపోయారు.
- 80 ఏళ్ల పూజల శేషగిరిరావు కుమారుడు రామాంజనేయులుకు 127 సర్వే నెంబరులో ఎకరం పొలం ఉండగా 43 సెంట్లు మాత్రమే ఉందన్నారు. 160లో 1.10 ఎకరాలకు రెండు సెంట్లు తగ్గించేశారు. ఆయనకు 45 సెంట్లు లేదని స్పష్టంచేశారు. దీనిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తహసీల్దారు ద్వారా తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు (80/2020) నమోదైంది.

గ్రామేతరులకు అసైన్డ్ భూములు

- నెక్కలు గ్రామ పరిధిలోని నిరుపేదలకు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కయి ఇతర మండలాల వారికి రాసిచ్చేసి పెద్దమొత్తాలను రాబట్టుకున్నారని బాధితులు సాక్షి ఎదుట వాపోయారు.
- నెక్కలు స.నెం:162లో 92 సెంట్లను కాజ గ్రామానికి చెందిన సాంబయ్యకు, అదే స.నెం :లో 93 సెంట్లను పొన్నెకల్లుకు చెందిన ఎం.బ్రహ్మంకు రాసిచ్చారు.
- కాజకు చెందిన ఎ.సాంబశివరావుకు స.నెం: 105లో 1.1 ఎకరం, ఎ.వెంకయ్యకు స.నెం :162లో 92 సెంట్లు, శ్రీనివాసరావుకు 54/2లో 75 సెంట్లు, 76 సెంట్లు, 159లో 77 సెంట్లు, 106లో వెంకటరమణకు ఎకరం, 159లో కె.రమణకుమారికి ఎకరం, 105లో 1.15 ఎకరాలు ఆర్.శ్రీనివాసరావుకు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు కలిసి ధారాదత్తం చేశారు.

డాక్టర్ అనిల్‌ని గెలిపిస్తే బీసీలు గెలిచినట్లే

- ప్రతి ఒక్క బీసీ వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలి
- విలేకరుల సమావేశంలో పలు బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు



నరసరావుపేట: నరసరావుపేట పార్లమెంటు 72 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా బీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపిస్తే బీసీలు గెలిచినట్లేనని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఇంటూరి బాబ్జీ నందా పేర్కొన్నారు. స్థానిక పల్నాడు రోడ్డులోని పార్లమెంటు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల బంధు, అభినవ పూలేగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పార్లమెంటు పరిధిలోని 8 లక్షల బీసీలు అనిల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్కసారి బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటే పార్లమెంటు స్థానం బీసీలకు కేటాయింబడుతుందని పేర్కొన్నారు. ఈ విజయం బీసీలది అవుతుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘ యువజన అధ్యక్షుడు గూడూరి నాని ముదిరాజు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో 56 శాతం ఉన్న బీసీలను చెప్పు కింద రాయిలా చూశారని విమర్శించారు. ఎన్నికలకు వాడుకొని చెత్త బుట్టలో వేయటం ఆయన నైజమని ఆరోపించారు. బీసీ జడ్జీలుగా పనికిరారని లేఖ రాశారని, నాయీ బ్రాహ్మణులను, గౌడలను తోలు తీస్తానని బెదిరించిన ఘటనలను గుర్తుచేశారు. సీఎం జగన్ తన మంత్రివర్గంలో 11 మంది బీసీలకు స్థానం కల్పించారని, ఎమ్మెల్సీల్లో 19మందికి అవకాశం ఇచ్చారని చెప్పారు. రాష్ట్రంలో సీఎం జగన్ నిలబెట్టిన ప్రతి బీసీ అభ్యర్థి గెలిపించాలని కోరారు. వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల వెంకట్ మాట్లాడుతూ 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే బాబు ఏనాడూ వడ్డెరలను గుర్తించలేదన్నారు. సీఎం జగన్ వడ్డెర్లకు ఎమ్మెల్సీ పదవితో పాటు కార్పొరేషన్, మున్సిపల్ చైర్మన్ పదవులు ఇచ్చారని చెప్పారు. వడ్డెర్లు ఫ్యాను గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని కోరారు. తోపుడు బండ్ల సంఘ రాష్ట్ర కన్వీనర్ సాంబయ్య, నాయీ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం, నాయకులు ప్రసాదు, బాలాయాదవ్ పాల్గొన్నారు.

వేల్పూరు పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రత్యేకాధికారి



శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను పల్నాడు జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు, డీజీజీ డాక్టర్ అజిత్ సింగ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్నామని చెప్పారు. గొడవలు, అల్లర్లకు తావులేకుండా ఇరు పార్టీల ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్, ఎస్సై చల్లా సురేష్ ఉన్నారు.

ఓటరు కార్డుకు 31 ఏళ్లు



కొరిటపాడు/సత్తెనపల్లి: ఎన్నికల సమయంలోనే కాదు.. ఇతర అత్యవసరాలకు గుర్తింపు కోసం ఉపయోగ పడే ఓటర్ కార్డు రూపకర్త ఎవరు..? ఎప్పుడు వచ్చిందో మీకు తెలుసా.? తెలియకపోతే కచ్చితంగా తెలుసుకుందాం రండి.. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి 1993 వరకు ఓటరు గుర్తింపు కార్డులనేవి లేనే లేవు. అయితే దొంగ ఓటర్లను నివారించి, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలనే సదుద్దేశ్యంతో సరిగ్గా 31 ఏళ్ల క్రితం 1993లో అప్పటి కేంద్ర ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్ వినూత్న సంస్కరణకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే పుట్టుకు వచ్చిన ఓటరు కార్డ్ ఓ వజ్రాయుధంలా మారింది. తొలి దశలో నలుపు తెలుపు రంగులో ఉన్న ఓటరు కార్డులను కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసింది. ప్రస్తుతం డిజిటల్ రూపంలో ముద్రించిన కార్డులు అందుబాటులోకి వచ్చాయి. నూతన ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు భద్రతా ప్రమాణాలు కలిగి ఉన్నాయి. నకిలీ ఓటర్లు, దొంగ ఓట్లను నివారించేందుకు, ట్యాంపరింగ్ చేసేందుకు వీలులేని విధంగా దీనిపై మన దేశ చిత్రపటంతో కూడిన హోలోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈ పీవీసీ కార్డులపై ఓటర్ల ఫొటోలు గతంలో కంటే మరింత స్పష్టంగా కనిపించేలా ముద్రించారు. దీంతోపాటు ఓటరు పూర్తి పేరు, చిరునామా తదితర వివరాలను ఇంగ్లిష్, తెలుగు భాషల్లో ముద్రించారు.

కొండవీడు.. ఇదిగో..మార్పు
అభివృద్ధి చూడు
ప్రాభవానికి వెలుగు రవ్వలు

- గిరి దుర్గం అభివృద్ధికి తొలి సంతకం చేసిన వైఎస్సార్
- సీఎం జగన్ ప్రభుత్వంలో పర్యాటకం ప్రగతి పరుగులు
- చారిత్రక ప్రాంతంగా శత్రు దుర్భేద్య రాజ్యం
- జల, సాహస క్రీడాలకు ప్రాధాన్యం
- పర్యాటకంలో పల్నాడు జిల్లాకు మణిహారం



పచ్చని చీరను చుట్టుకున్న కొండవీడు ప్రాంతం

కొండవీడు సహజ సిద్ధ ప్రకృతి అందాల నిలయం. పర్యాటక ప్రేమికుల హృదయాల్ని దోచే చారిత్రక ప్రదేశం. దశాబ్దాల తరబడి పాలకుల నిరాదరణకు గురైంది. గుప్త నిధుల కోసం దుండగుల బారిన పడింది. విలువైన జాతి సంపద, అపారమైన కళాఖండాలు, ప్రాచీన కట్టడాలు ఎన్నో ధ్వంసమయ్యాయి. అద్దంకి రెడ్డి రాజుల రెండో రాజధానిగా వందేళ్లకు పైగా వర్ధిల్లిన ఈ గిరి దుర్గం పైకి చేరుకోవాలంటే కోట గ్రామం వైపు.. నాడు రాజులు భారీ రాళ్లతో నిర్మించిన మెట్ల మార్గమే శరణ్యమైంది. దీంతో కొండవీడుపై ఆసక్తి ఉన్న యువకులు తప్పా ఇతరులు పైకి వెళ్లి వీక్షించలేని పరిస్థితి నెలకొంది. తెలుగు వారి రాచరిక పాలన వైభవానికి సజీవ సాక్ష్యం కొండవీడును గొప్ప పర్యాటక కేంద్రంగా రూపొందించాలని కలలుగన్న ఏకైక నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. తండ్రి ఆశయాన్ని సాకారం చేస్తూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరింత అభివృద్ధి చేసి పర్యాటక ప్రేమికులకు చేరువ చేశారు.

వైఎస్సార్ హయాంలో నేటి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జగన్ హయాంలో మంత్రి విడదల రజిని కొండవీడు అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. - యడ్లపాడు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి

- ప్రారంభంలో చెక్ పోస్టు, నగరవనం పేరిట ఏటా ఇస్తున్న నిధులతో నైట్ క్యాంపు పదివరకు గుడారాలు, సోలార్ విద్యుద్దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.
- మెలికలు తిరిగిన ఘాట్ రోడ్లు, సునాయాసంగా ప్రయాణించే సుందర మార్గాలు, అడుగడుగున సూచికలు, ప్రతి కట్టడం వద్ద దాని చరిత్ర, విశిష్టత తెలిపే బోర్డులు ఏర్పాటు చేశారు.
- సెల్ఫీలకు చెరువులో డెక్, చిల్డ్రన్స్ పార్కు, వెహికల్ పార్కింగ్ సౌకర్యం, శతృ దుర్భేద్య చరితను తెలిపే థీమ్ పార్కు సుందరంగా తీర్చిదిద్దారు.
- యువత అమితంగా ఇష్టపడే సాహస క్రీడలు, సుదూర ప్రాంతాలు, ఏటవాలు కొండలు, లోయల్ని చూపే 'వ్యూ'పాయింట్స్, ప్రకృతి దేవత ప్రేమగా ఆహ్వానిస్తున్నట్లుండే స్వాగత ద్వారం నిర్మిరించారు.
- సేద తీరేందుకు షెల్టర్స్, గజబోల, బెంచీలు, భోజన శాలలు, తాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యం కల్పించారు.
- కొండపై హార్స్ రైడింగ్‌కి రెండు గుర్రాలు, పుట్టాలమ్మ, ముత్యాలమ్మ చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్, వెదుళ్ల చెరువులో కయాకింగ్ బోటింగ్, ఫిషరింగ్ టూల్స్ అందుబాటులోకి తెచ్చారు.
- కొండవీటి రాజు అనపోతారెడ్డి భారీ కాంస్య విగ్రహం, విశ్వకవి యోగివేమన విగ్రహం, చారిత్రక అంశాలు తెలిపే గైడెన్స్ గ్యాలరీ తీర్చిదిద్దారు.
- పచ్చదనం పంచే మొక్కలు, పూలు, పలు ఔషధ, అరుదైన మొక్కల పెంపకం చేపట్టారు.
- వీకెండ్స్, పండగ సమయాల్లో ఎంటర్‌టైనింగ్, ఫన్ గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్‌ను నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో వివిధ శాఖల ద్వారా మరిన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చేలా నివేదికలను రూపొందించడం జరిగింది.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కొండవీడుకు విడుదలైన నిధులు

- కొండవీడు రెండో దశ ఘాట్ రోడ్డుకు రూ.11.5 కోట్లు
- వేములూరుపాడు వయా కొత్తపాలెం అప్రోచ్ మార్గానికి రూ.6 కోట్లు
- డీఎస్ సొలస ఫిరంగిపురం అప్రోచ్ మార్గానికి రూ.4.30 కోట్లు
- రెండో దశ ఘాట్ రోడ్డుకు రూ.11.50 కోట్లు

అటవీ శాఖ కొండవీడు – నగర వనం కింద	
2019-20	: రూ. 1,17,00,000
2020-21	: రూ. 36,63,000
2021-22	: రూ.1,43,00,000
2022-23	: రూ. 92,75,000

జగనన్న హయాంలో ప్రగతి పరుగులు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కొండవీడు ప్రగతి పట్టాలపై పరుగులు తీసింది. 2022 జనవరి 8న రూ.13.35 కోట్లు మంజూరయ్యాయి. కొండపై నుంచి ప్రాచీన కట్టడాల వరకు కీలకమైన రెండో దశ ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా ప్రభుత్వం పూర్తి చేసింది. అటవీ, ఆర్ అండ్ బీ, దేవదాయ, పర్యాటక, పురావస్తు తదితర శాఖల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న వివిధ ప్రాజెక్టులు సందర్శకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కొండవీడు -నగర వనం పేరిట గతేడాది వరకు రూ.15 కోట్లకు పైగా నిధులు విడుదల చేసి, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను కొండపై సమకూర్చారు. జల, సాహస క్రీడల్ని ప్రోత్సహిస్తూ పలు ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చారు.

గిరి దుర్గం అభివృద్ధికి తొలి సంతకం చేసిన వైఎస్సార్

కొండ పైకి ఘాట్ రోడ్డు నిర్మించాలని అసెంబ్లీలో చర్చించి 2005లో ఆర్ అండ్ బీకి రూ.5 కోట్లు విడుదల చేసి, సీఎంగా వైఎస్సార్ కొండవీడు అభివృద్ధిపై తొలి సంతకం చేశారు. అంతా రిజర్వ్ ఫారెస్టు కావడంతో కేంద్ర అటవీ శాఖ అనుమతులను తీసుకున్నారు. అభివృద్ధికి వినియోగించే భూములకు సరి సమానంగా రెవెన్యూ భూముల్ని అటవీ శాఖకు అప్పగించారు. జంగిల్ క్లియరెన్స్, సర్వేలు, ట్రాక్ రోడ్ ఏర్పాటు చేశారు. తర్వాత తొమ్మిది శాఖలను సమన్వయం చేసి ఘాట్ రోడ్డుకు రూ.32 కోట్లు మంజూరు చేశారు. మహా నేత మరణం, రాష్ట్ర విభజన నేపథ్యంలో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడింది. టీడీపీ హయాంలో తొలి దశ ఘాట్ రోడ్డు పనులను మాత్రమే పూర్తి చేయగలిగారు.

కొండపైకి సులువైన మార్గం ఘాట్ రోడ్డు -2 ఇదే



అట్టహాసంగా కొండవీడు ఫెస్ట్...

ఈ ఏడాది ఫిబ్రవరి 10, 11వ తేదీల్లో కొండవీడు ఫెస్ట్–2024 పేరిట రెండు రోజుల ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించి, గిరిదుర్గ కీర్తిని దశదిశలా వ్యాప్తి చేశారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, అటవీశాఖ అధికారి ఎస్.రామచంద్రరావు ఇతర శాఖలను సమన్వయం చేసుకుని ఫెస్ట్ దిగ్విజయం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఇదే నెల 29న కొండపై ఉన్న పురాతన లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని రూ.45.60 లక్షలతో పునరుద్ధరణ చేశారు. భక్తుల సౌకర్యాలకు రూ.30 లక్షలు, ప్రతిష్ఠ కార్యక్రమానికి మరో రూ.4 లక్షలు ప్రభుత్వం వెచ్చించింది. ఈ ఆలయ నిర్వహణకు నరసరావుపేట మండలంలోని కోటప్ప కొండ త్రికోటేశ్వర స్వామి ఆలయం నిధులతో ఏడాది ప్రతి నెలా రూ.50 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గోల్కొండ గ్రూప్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి సహకారంతో రూ.7 లక్షలతో కొండపై చెత్త సేకరణ వాహనం ఏర్పాటు చేశారు.



కొండపై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయం (ఫైల్)

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)
Editor: V. Murali, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.